క్లుప్తంగా

నేడు పెసా గ్రామసభ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని వీఆర్‌కే పురం పంచాయతీ పరిధి చొక్కాల గ్రామంలో నేడు(సోమవారం) పెసా గ్రామసభ నిర్వహించనున్నట్లు ఆదివారం ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. చొక్కాల గ్రామంలో ఇసుక రీచ్ నిర్వహణపై గ్రామ సభను ఉదయం 11 గంటలకు మండల పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తామన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాటారం: కాటారం మండలం పీఏసీఎస్ వైస్ చైర్మన్ దబ్బెట స్వామితో పాటు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు దబ్బెట రాజేశ్, పలువురు శనివారం రాత్రి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి హైదబాద్‌లో మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కొత్తపల్లి శేఖర్, కాటారపు శంకరయ్య, సిద్ధం రాజు, మంథెన మొండి, శ్రీధర్, వెంకటేశ్, రవి, తదితరులు ఉన్నారు. ఎంపీపీ సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, చాంద్ పాషా, ఖలీం, బాపు ఉన్నారు.

సన్మానం



కాటారం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయసాహితి సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ఆదివారం నిర్వహించిన జాతీయ స్థాయి మహిళా కవి సమ్మేళనంలో కాటారం కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత సన్మానం అందుకున్నారు. సునీత కవి, రచయిత కాగా స్వతహాగా రచించిన కవిత్వాలను సమ్మేళనంలో ప్రదర్శించింది. దీంతో కరీంనగర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సరళరేఖ, సంస్థ అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం లక్ష్మయ్య, రేళ్ల సంజీవ్ సునీతను సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయసాహితి సంస్థ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



గణపురం: మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మామిడి పవన్ ఇటీవల ప్రమావశాత్తు మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మెపా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రూ.41,116 నగదును ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి రేగుల మొగిలి ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు పుట్ట తిరుపతి ముదిరాజ్, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



రాయలింగు (ఫైల్)

మొగుళ్లపల్లి: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం పర్లపల్లి గ్రామానికి చెందిన మేడిపల్లి రాయలింగు (53) తనకు ఉన్న కొద్దిపాటి భూమిలో పాలం సాగుచేసుకోని జీవనం కొనసాగిస్తున్నాడు. పెట్టిన పెట్టుబడి రాలేదని మనస్తాపం చెంది గత నెల 28న పురుగు మందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవ్‌గౌడ్ తెలిపారు.

పూరిల్లు దగ్ధం



మంగపేట : మండలంలోని నర్సింహాసాగర్ పంచాయతీ పరిధిలోని శనిగకుంటకు చెందిన పెద్దల దేవేందర్ పూరిల్లు విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఆదివారం దగ్ధమైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంటికి నిప్పంటుకుందని, మంటలను ఆర్పేందుకు ఇరుగు పొరుగు వారితో కలిసి ప్రయత్నించిన సాధ్యం కాలేదన్నారు. గ్రామంలో నీరులేక పోవడంతో కళ్లముందే ఇల్లు కాలిబూడిదయందని విలపించారు.సుమారు రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు రోదించారు.



ఏటూరునాగారం: పోలియో చుక్కలను వేస్తున్న జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, పక్కన ఎంపీపీ విజయ



ములుగు రూరల్: మదనపల్లిలో..



వాజేడులో..



వెంకటాపురం(కె): పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ రమణ

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

వెంకటాపురం(కె): పోలియో రహిత సమాజాన్ని నిర్మిందద్దామని జెడ్పీటీసీ పాయం రమణ అన్నారు. మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జెడ్పీటీసీ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని అన్నారు. అలాగే ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ మాట్లాడుతూ.. మండలంలోని 18 పంచాయతీల్లో 30 కేంద్రాల్లో పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి గ్రామాల్లో పోలియో చుక్కలను వైద్య సిబ్బంది వేస్తారని తెలిపారు.

కన్నాయిగూడెం: మండలంలో పల్స్ పోలీయో కార్యక్రమాన్ని ఎంపీపీ సమ్మక్క ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోలియోను తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. అనంతరం వైద్యాధికారి అభినవ్ మాట్లాడుతూ.. మండలంలో 23 కేంద్రాల్లో పల్స్ పోలియో చుక్కల మందు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తిరుపతయ్య, రమణ కుమారి, ఓం ప్రకాశ్ తదితరులు ఉన్నారు.

ఏటూరునాగారం: పోలియో చుక్కలతో చిన్నారులకు పూర్తి ఆరోగ్యం లభిస్తుందని అంగవైకల్యం రాకుండా పోలియో చుక్కలు నివారిస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆఫ్రిన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆవరణలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆఫ్రిన్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ పోలియో చుక్కలను వేయించుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు వారి పరిధిలోని చిన్నారులకు పోలియో చుక్కలను విధిగా వేయించాలన్నారు. ఏఎన్‌ఎం సులోచన, ఆశ వర్కర్లు అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

రెండు చుక్కలతో భరోసా

5 సంవత్సరాలోపు పిల్లలకు రెండు చుక్కలతో జీవితం భరోసా కలుగుతుందని ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీకోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం స్కూల్లో పల్స్ పోలియో కార్యక్రమం వారు ప్రారంభించి మాట్లాడారు. పోలియో రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. అలాగే డాక్టర్ సమలత ఆధ్వర్యంలో గ్రామంలో తిరుగుతూ చుక్కల మందు వేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ కమల, ఏఎన్‌ఎం గీత, ఆశ కార్యకర్తలు కాశిక, అరుణ తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం మండల వ్యాప్తంగా విజయవంతమైంది. మండల పరిధిలోని వాజేడు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 50 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పోలియో చుక్కలను వేశారు. వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 31 కేంద్రాల్లో 1004 మందికి పేరూరు ఆరోగ్య కేంద్రంలోని 19 పోలియో కేంద్రాల్లో 870 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. వైద్యులు మహేందర్, మధుకర్, గ్నానస, రాహిల్ పర్యవేక్షించారు.

ములుగు రూరల్: పోలియో చుక్కలు 5 సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని ఎంపీటీసీ సభ్యుడు పోరిక విజయ్‌రాం నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని మదనపల్లిలో పోలియో చుక్కల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రం డాక్టర్ మంద దీప్తి, ఏఎన్‌ఎం కల్పన, ఆశ వర్కర్లు అరుణ, సునీత, అరుణ, పంచాయితీ కార్యదర్శి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం: మిర్చి కల్లాల వద్ద వలస కూలీల పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ సుమలత

పోలియో రహిత సమాజమే లక్ష్యం

వెంకటాపురం(ఎం): పోలియో రహిత సమాజమే ప్రతి ఒక్కరి లక్ష్యమని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య అన్నారు. మండలంలో 31 కేంద్రాల ద్వారా ఐదేళ్ల లోపు ఉన్న 2193 చిన్నారులకు పోలియో వ్యాక్సిన్ వేసినందుకు పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీకాంత్‌ను అభినందించారు. అదేవిధంగా మండల కేంద్రంలో ఎంపీటీసీ సభ్యులు పోశాల అనితవీరమల్లు, జంగిలి శ్రీలతరవి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సదానందం, హెచ్‌వీ పుష్పకుమారి, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రేగొండ: పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎంపీపీ పున్నం లక్ష్మి అన్నారు. ఆదివారం పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడానికి ఉమ్మడి మండల వ్యాప్తంగా 37 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారిణి హిమబిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పలిమెల: మండలంలోని లెంకలగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో ఎంపీపీ బుచ్చక్క చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రాం మోహన్‌రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మల్హర్: నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని, అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరూ పోలియో బారిన పడకుండా ఉంటారని ఎంపీపీ చింతలపల్లి మల్హల్‌రావు అన్నారు. మండల కేంద్రం తాడిచర్ల గ్రామంతో పాటు ఆయా గ్రామాల్లో వైద్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో నిర్వహించారు. తాడిచర్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తప్పనిసరిగా ఐదేళ్ల లోపు పిల్లలకు చుక్కల మందు వేయించాలని సూచించారు. మండలంలోని రుద్రారం, ఎడ్లపల్లి, కొయ్యూరు గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని డీఐఓ అవినాషిని పరిశీలించారు. కాగా మండల వ్యాప్తంగా 1591 మంది చిన్నారులకు గాను 1550 మందికి చుక్కల మందు వేసినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

టేకుమట్ల: పల్స్ పోలియో చుక్కలతో పోలియో రహిత సమాజానికి నాంది అని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆశాజ్యోతి అన్నారు. ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం పోలియో చుక్కలు వేశారు. మండలంలో 98శాతం పోలియో చుక్కలను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సంగి రవి, ఏఎన్‌ఎం, ఆశవర్కర్లు ఉన్నారు.



ఏటూరునాగారం: చుక్కలు వేస్తున్న ఆఫ్రీన్



వాజేడు: చుక్కలు వేస్తున్న డాక్టర్ మహేందర్



వెంకటాపురం(ఎం)లో..



పేరూరులో..



కన్నాయిగూడెంలో..

సేవాలాల్ జయంతి వేడుకలు



మొక్కులు చెల్లిస్తున్న బంజారా సభ్యులు

కాటారం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గారెపల్లిలో నివాసం ఉంటున్న బంజారా కుటుంబ సభ్యులు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యం వండి సమర్పించి దాండియా ఆటలు ఆడారు. బంజార సేవా సంఘం అధ్యక్షుడు రమేశ్‌నాయక్, ఆరోగ్య నాయక్, లక్ష్మణ్‌నాయక్, ప్రతాప్‌నాయక్, రాములునాయక్, ప్రతాప్‌నాయక్, హరినాయక్, దేవినాయక్, సర్కారంనాయక్ పాల్గొన్నారు.

సాత్విక్‌కుమార్‌కు సన్మానం



సాత్విక్‌ను శాలువాతో సన్మానిస్తున్న నాయకులు

మల్హర్: జాతీయ సెన్స్ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీల్లో మండలంలోని తాడిచర్ల గ్రామాని చెందిన ఇందారపు లావణ్య-రవికుమార్ కుమారుడు ఇందారపు సాత్విక్‌కుమార్ 3వ స్థానం సాధించాడు. కాగా తాడిచర్ల ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ ఆధ్వర్యంలో సాత్విక్‌ను ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి తాండ్ర దినేష్, ఇందారపు సిద్ధు, ఎంఎస్ఎఫ్ విద్యార్థి విభాగం నాయకుడు ఇందారపు రవికుమార్, ఇందారపు, శశి, శ్రీనివాస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

108 వాహనంలో ప్రసవం



పాపను చూపిస్తున్న ఈఎంటీ మూగల రాజు

టేకుమట్ల: మండలంలోని వెంకట్రావుపల్లి(బి) గ్రామానికి చెందిన కాసాని సుమలత ఆదివారం 108లో ప్రసవించినట్లు ఈఎంటీ మూగల రాజు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి ఆదివారం సుమలత ఉదయం పురిటి నొప్పులతో రావడంతో ఆమె భర్త సదానందం 108కి సమాచారం అందించాడు. దీంతో వాహనంలో చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలిస్తుండగా టేకుమట్ల-వెలిశాల శివారులో ప్రసవించగా కూతురు జన్మించినట్లు తెలిపారు. కా గా తల్లీబిడ్డలను చిట్యాల సివిల్ ఆస్పత్రిలో చేర్పించి వైద్య పరీక్షలు అందించినట్లు తెలిపారు. సురక్షితంగా ప్రసవం జరిగేందుకు కృషి చేసిన ఈఎంటీ మూగల రాజు, పైలట్ చేరి రవీందర్‌కు సుమలత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

న్యాయం చేయాలి

భూపాలపల్లి రూరల్: కృష్ణకాలనీలో తనకు ఉన్న స్థలం(ప్లాటు)ను ఇప్పించి న్యాయం చేయాలని డోగిరి లావణ్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం కృష్ణ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో లావణ్య మాట్లాడుతూ.. తాను చిన్ననాటి నుంచి తల్లిదండ్రులతో కలిసి ఇక్కడే కృష్ణకాలనీలో 20 సంవత్సరాలకుపైగా నివాసం ఉన్నామన్నారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో పక్కనే ఉన్న మేనమామ, ఇంటి పక్కన ఉన్నవారి సహకారంతో పెళ్లి చేసుకుని అత్తవారింటికీ వెళ్లానన్నారు. తరచుగా మేనమామ ఇంటికి వస్తూ తన ఇంటిని చూసి వెళ్తున్నానన్నారు. గతంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు తన ప్లాటును కబ్జాచేసి పక్కన ఉన్న వారికి అమ్ముకొని రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో, రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసుల సమక్షంలో తన భూమిని ఇస్తామని కబ్జాదారులు ఒప్పుకున్నారని, మళ్లీ ఇప్పుడు తనకు భూమి ఇచ్చేది లేదని వెళ్లి పొమ్మంటున్నారని వాపోయారు. అధికారులు, స్థానికులు తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

ములుగు రూరల్: మండలంలోని రాయినిగూడెం గ్రామానికి చెందిన పల్లెర్ల తిరుతమ్మ, సర్వాపైర్ గ్రామానికి చెందిన మర్రి రాంచంద్రయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమామహ్మద్ ఆదివారం పరామర్శించి సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. ఆమె వెంట ట్రస్టు సభ్యులు ఉన్నారు.

వెంకటాపురం(ఎం): మండల కేంద్రానికి చెందిన నల్గొండ చంటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మహబుబ్‌బాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆదివారం పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యంతో పాటు రెండు వేల నగదును అందించారు. కార్యక్రమంలో ఐకేపీ మహిళా సంఘం నాయకురాలు శెట్టి మంజుల, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న అంగోత్ నరేష్ కుమార్

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన జర్నలిస్టు తడుక సుధాకర్ తండ్రి భూమయ్య (85) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ అంగోత్ నరేష్ కుమార్ , శంషాబాద్ ఛీఫ్ ఏర్ క్రాఫ్ట్ ఇంజనీర్ అజ్మీరా విజయ్ నాయక్ ఆదివారం పరామర్శించారు. వారి వెంట నర్సంపేట రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఉదయ్ సింగ్, ఎల్ఐసీ డీఓ వెంకటయ్య, ఉషా, శాంత, బూర రాజు తదితరులు ఉన్నారు.

జనజీవన స్రవంతిలో కలవాలి



వాల్‌పోస్టర్ అతికిస్తున్న పోలీసులు

వెంకటాపురం(ఎం): మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని వెంకటాపురం ఎస్సై చల్లా రాజు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లె, నల్లగుంట, లక్ష్మీదేవిపేట, బుర్గుపేట, తిమ్మాపూర్ గ్రామాలలో మావోయిస్టుల లొంగిపోవాలని కోరుతూ ఆయా గ్రామాలలో పోలీసులు వాల్‌పోస్టర్లను గోడలకు అతికించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి మావోయిస్టులు పార్టీలో చేర్చుకోవడం సరైంది కాదని అన్నారు. మావోయిస్టులు లొంగిపోతే ప్రభుత్వం పునావరసం కల్పించేందుకు చర్యలు చేపడుతుందని వెల్లడించారు.

శిథిలావస్థలో అంగన్‌వాడీ భవనం



శిథిలావస్థలో ఉన్న భవనం

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి పట్టణానికి మూడు కిలోమీటర్లు దూరంలోని మల్హర్ మండలం మల్లంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ భవనం శిథిలావస్థలో ఉంది. నూతన భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. గతంలో అన్‌సాన్‌పల్లి గ్రామ పంచాయతీలో ఉన్న సమయంలో ఇక్కడ అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించినట్లు వారు తెలిపారు. నాణ్యత లోపంతో పగుళ్లు వచ్చి శిథిలావస్థకు చేరుకుందని స్థానికులు వాపోయారు. మల్లంపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పడిన తర్వాత పాఠశాల భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ భవేష్ మిశ్రా గ్రామాన్ని సందర్శించి మోడల్ అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నవీన్‌రావుకు సేవారత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న నవీన్‌రావు

కాటారం: మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దేవరాంపల్లికి చెందిన మాజీ సర్పంచ్ నవీన్‌రావుకు అరుదైన గౌరవం దక్కింది. కొంత కాలంగా నవీన్‌రావు చేస్తున్న సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సేవారత్న అవార్డు 2024ను అందజేసింది. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, సినిడైరెక్టర్ ప్రేమ్‌రాజ్ చేతుల మీదుగా నవీన్‌రావు అవార్డును అందుకున్నారు. కాగా నవీన్‌రావు కొన్నేళ్లుగా పేద ప్రజలు, పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ సామజిక సేవలో ముందుంటున్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు పుస్తకాలు, కళాశాల, కోచింగ్ ఫీజులను చెల్లించి ప్రోత్సాహం అందిస్తున్నారు. నవీన్‌రావు సేవలను బహుజన సాహిత్య అకాడమి గుర్తించి సేవారత్న అవార్డు ఇవ్వడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

నేతకాని కులస్తులకే కేటాయించాలి



మాట్లాడుతున్న నేతకాని సంఘం నాయకులు

పలిమెల: పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను నేతకాని కులస్తులకే కేటాయించాలని మండల నేతకాని కుల సంఘం నాయకులు పార్టీ అధిష్టానానికి విన్నవించారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు కలిగిన నేతకాని కులానికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తూ నేతకాని యువనాయకుడు గౌమాస సచిన్‌కు టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ నాయకులు కుమ్మరి అంజయ్య, రమేష్, జనగామ లక్ష్మయ్య, రామయ్య, తలారి సారయ్య, జనగామ రమేష్ పాల్గొన్నారు.